


తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| గురువారం 26 సెప్టెంబర్ - 2024 || పేజీలు : 4

# 'బై నెంబర్లతో ప్రభుత్వ భూమి విక్రయం...

- సర్వే నెంబర్ 52లో ఆక్రమణలు నిజమే'
- అక్రమార్కుల గుండెల్లో పరిగెత్తిన రైళ్ళు...
- సర్వే చేసిన రెవెన్యూ సిబ్బంది'
- అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు':రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇందిర.




## తెలంగాణ శాసనసభ కథనానికి స్పందన..

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 25(శాసన సభ ) :** ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తే చర్యలు తప్పవని రెవెన్యూ అధికారి ఇందిర హెచ్చరించారు.

తుర్కయంజాల్‌లో ప్రభుత్వ భూములు అన్యా క్రాంతమవుతున్నాయని తెలంగాణ శాసనసభ దిన పత్రికలో బుధవారం ప్రచురితమైన కథనం స్థానికంగా ప్రకంపనలు సృష్టించింది. మండల రెవెన్యూ అధికారి ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇందిర సర్వే నెంబర్ 52లోని సర్కార్ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నెంబర్ 52లో ఆక్రమణలు నిజమేనని భూమిని ఆక్రమించి జెసిబి సహాయంతో చదును చేస్తున్న వ్యక్తులను రెవెన్యూ అధికారులు పనులు ఆపించారు. రెవెన్యూ అధికారులు సదరు భూమిని పరిశీలించి, నిజాలు నిగ్గు తేల్చడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు



పరిగెత్తాయి. సర్వే నెంబర్ 52లో 50ఎకరాలకు పైగా భూమి అక్రమణలకు గురవుతుందన్న విషయం తెలుసుకొని పలు పార్టీల రాజకీయ నాయకులు, స్థానికులు ఆగ్రహానికి గురై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. బై నెంబర్లు వేసి ప్రభుత్వ భూమిని విక్రయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూమిని కాపాడకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

# సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- సమీకృత జిల్లా కార్యాలయం సముదాయ భవనంలో సమావేశం
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక





**రంగారెడ్డి జిల్లాకలెక్టరేట్, సెప్టెంబర్ 25 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ శశాంక డాక్టర్లను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో చేపట్టవలసిన చర్యలపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీసన్ వ్యాధులు ఎక్కువగా నమోదవుతుందంటున్న ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి కేసులు నమోదు అయిన వెంటనే ఆ కుటుంబాన్ని డాక్టర్లు పరిశీలించి వారికి వైద్యపరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య శాఖ అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రతిరోజు సందర్శించాలని సమయపాలన పాటించడం పాటు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వరమే మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఎక్కడైతే సీజనల్ వ్యాధులు నమోదైన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి అక్కడ వైద్య పరీక్షలు కూడా నిర్వహించాలని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ప్రజల వద్దకు వైద్య సిబ్బంది వెళ్లి రక్త నమూనాలను సేకరించి వ్యాధులను నిర్ధారించి మందులనుఅందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ రాకేష్, డాక్టర్ పాపారావు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ విజయలక్ష్మి, ఇతర డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర గంజాయి ముఠా సభ్యుల అరెస్ట్.. 900 కిలోల గంజాయి సీజ్

ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామ సమీపంలోని అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు వద్ద బుధవారం ఆదిలాబాద్ జిల్లా పోలీసులు కంటైనర్ లారీలో సుమారు ₹2.25 కోట్ల విలువైన 900 కిలోల బరువున్న ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మూలాల ప్రకారం, చెక్ పోస్ట్ వద్ద కొద్దిసేపు



వెంబడించిన తర్వాత ఉత్తరాఖండ్ రిజిస్ట్రేషన్ నంబర్ గల కంటైనర్ లారీని వేగంగా వస్తున్న పోలీసు బృందం అడ్డగించింది. గతంలో ఆదిలాబాద్ జిల్లాలో పోలీసులు పట్టుకున్న అత్యధిక మొత్తం ఇదే. కంటెయినర్ డ్రైవర్ వసీం అలియాస్ వసీం అన్సారీ, ఉత్తరప్రదేశ్‌కు చెందిన అర్మాన్ అనే క్లీనర్‌లు తమకు అందిన సమాచారం మేరకు కంటైనర్‌లో గంజాయిని స్మగ్లింగ్ చేస్తుండగా పట్టుకున్నామని అరెస్ట్‌ల వివరాలను క్లుప్తంగా పోలీసు సూపరింటెండెంట్ గౌష్ ఆలం తెలిపారు. ఒడిశాకు చెందిన కింగ్‌పిన్ ఆశిష్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన పండిట్, ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌కు చెందిన అన్ను జైన్ , మహారాష్ట్రలోని బుల్దానా , ధూలే జిల్లాలకు చెందిన మరో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు సోనూ అన్సారీ ఇంకా పరారీలో ఉన్నారు. విచారణలో, పండిత్, అన్ను జైన్, సోనూ అన్సారీలతో కలిసి ముఠాగా ఏర్పడి డబ్బు సంపాదించేందుకు ఈ నేరానికి పాల్పడినట్లు వసీం అంగీకరించాడు. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్, సుక్మా, జగదల్‌పూర్ జిల్లాల నుంచి పండిట్, అన్ను జైన్, అన్సారీలకు పలుమార్లు నిషిద్ధ పదార్థాలను రవాణా చేసినట్లు అంగీకరించాడు. ఆశిష్, పండిత్‌ల సూచనల మేరకు ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లా నుంచి మహారాష్ట్రలోని బుల్దానా, ధులే జిల్లాలకు గంజాయిని తీసుకెళ్లేందుకు డ్రైవర్ పాల్పడ్డాడు. పదార్థాన్ని స్మగ్లింగ్ చేసేందుకు కంటైనర్‌కు కారుతో ఎస్కార్ట్ చేసినట్లు ఆయన వెల్లడించారు. స్మగ్లర్లను పట్టుకున్న ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ బీ సురేందర్ రెడ్డి, ఆదిలాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ కే ఫణిధర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, జైనథ్ ఇన్‌స్పెక్టర్ డీ సాయినాథ్, సబ్ ఇన్‌స్పెక్టర్లు అంజమ్మ, ముజాహిద్, విష్ణువర్ధన్, సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సిబ్బందిని గౌష్ అభినందించారు

## మండల విద్యాధికారిగా నీరుడు అంజయ్య బాధ్యతలు స్వీకరణ

**- ఘనంగా సన్మానించిన మండల వనరుల కేంద్రం సిబ్బంది, ఉపాధ్యాయులు.**






**చింతపల్లి, సెప్టెంబర్ 25 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చింతపల్లి మండలం గడియ గౌరారం పాఠశాలలో జిహెచ్ఎంగా, మండల్ నోడల్ ఆఫీసర్ గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న నీరుడు అంజయ్య చింతపల్లి మండల విద్యాధికారిగా మండల వనరుల కేంద్రం కార్యాలయంలో బుధవారం బాధ్యతులు స్వీకరిం చారు. ఇంతకు ముందు చింతపల్లి మండల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వర్తించిన గురు వారావు చౌటుప్పల్ మండల విద్యాధికారిగా బదిలీపై వెళ్లడం జరిగింది. ఈ నేపథ్యంలో మండలవనరుల కేంద్రం సిబ్బంది నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నీరుడు అంజయ్యను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మండల విద్యాధికారిగా బాధ్యత పెరిగిందని మండలంలోని పాఠశాలల విద్యాభివృద్ధికి పనిచేస్తానని ఆయన అన్నారు. సన్మానించిన వారిలో ఎంఐఎస్ నరేష్, ఎల్డిఏ షఫీ ఉద్దీన్, సిఆర్పిలు కానూరు సైదులు, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, ఎం.లక్ష్మి, ఎ.భవాని, ఐఈఆర్పీలు వరధాచార్యులు, నరసింహ్మా రావు, మెసెంజర్ టి. మహేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర గణేష్ మృతి బాధాకరం

**– మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్**



**దేవరకొండ సెప్టెంబర్ శాసనసభ న్యూస్ ప్రతినిధి :** దేవరకొండ మండలంకొండబిమానపల్లి గ్రామానికి చెందిన ఎర్ర గణేష్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మృత దేహానికి నివాళులర్పించారు. అనంతరం గణేష్ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......గణేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.గణేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బొడ్డుపల్లి కృష్ణ,గుండాల వెంకట్,నేనావత్ నాగార్జున, ఎర్ర విజయ్, గోపి తదితరులు ఉన్నారు.

## కొండమల్లేపల్లి మండల విద్యాధికారిగా రమావత్ నాగేశ్వరరావు




మండల విద్యాధికారి నాగేశ్వరరావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు.



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 25 శాసనసభ న్యూస్ :** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రమావత్ నాగేశ్వరరావు జిల్లా డీఈవో ఉత్తర్వుల మేరకు మండల విద్యాధికారిగా బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పలువురు నాగేశ్వరరావును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ అన్ని విధాలుగా కొండమల్లేపల్లి విద్యాభివృద్ధికి నాశాయశక్తులా కృషి చేస్తానని మండల విద్యాధికారిగా నాకు బాధ్యత మరింతపెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడు రవీందర్ ను అవమానపరిచి, దాడి చేసిన ఆర్టీసీ డ్రైవర్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

**– విహెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ళ జంగయ్య**





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 25 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** బస్సుఆపడం లేదనిని అడిగినందుకు ఇబ్రాహింపట్నం మండల ఐకెపి ఎపిఎం రవిందర్(వికలాంగుడు) పై ఇబ్రాహింపట్నం డిపో ఆర్టీసి డ్రైవర్ జంగయ్య వికలాంగత్వాన్ని అవమానిస్తూ దాడిచేసిన వ్యక్తిని ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ నర్సప్పకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సందర్భంగా విహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య మాట్లాడుతూ రోజురోజుకు వికలాంగులపై దాడులు జరుగుతున్నాయని, కాబట్టి దివ్యాంగులను అవమానిస్తూ కించపరుస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగులకు బస్సులలో సీట్లు ఇవ్వకుండా అనేక బస్సులలో వికలాంగులను అవమాన పరుస్తున్నారు. కావున ఆర్టీసీ యాజమాన్యం ఇటువంటి సమస్యల మీద వెంటనే స్పందించి ఆర్టీసీ బస్సులలో వికలాంగుల కేటాయించిన సీట్లలో వారిని మాత్రమే కూర్చునే విధంగా కృషి చేయాలి లేదంటే కనీసం మూడు సీట్లు అన్న వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏపిఎం రవీందర్ మీద జరిగిన దాడి ఇంకో వికలాంగునికి జరగకుండా ఉండాలంటే ఆర్టీసీ డ్రైవర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ పిఎస్ రాష్ట్ర నాయకులు చిట్టి రాజు, జిల్లా అధికార ప్రతినిధి యాచారం జంగయ్య, నియోజకవర్గ ఇన్చార్జి మద్దెల బాలరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు గువ్వల యాదయ్య, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు ఆకుల సంజీవ, విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ కందుకూరి నాగరాజు, అధ్యక్షుడు యాచారం మండల మాజీ అధ్యక్షులు మహ్మద్ సలీం, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ టౌన్ ఉపాధ్యక్షులు చెరుకూరి భాను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పార్టీలకు చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక





**దేవరకొండ సెప్టెంబర్ 25 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామ పంచాయతీలో బుధవారం వివిధ పార్టీలకు చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు, పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి PACS చైర్మన్ జాలే నరసింహారెడ్డి అహ్వానించారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే, ఎంపీ,ఎన్నికల్లో మన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకున్నాం అదేవిదంగా రాబోయే గ్రామ పంచాయతీ మండల పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు పార్టీలో చేరినవారు అప్పల వెంకటేష్, పంబల సత్యనారి,గుండె అంకులయ్య, నల్లబోతు మ-ంత్తయ్య,అంజి,బోడయ్య,నలగంటి చిన వెంకటయ్య,దూళ్ల పెద బాలయ్య,మైనం వెంకటయ్య,గుండె శివ, తదితరులు ఉన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ యాదయ్య,కాంగ్రెస్ నాయకులు బందేల తిరుపతయ్య,కాకునూరి అంకులు,బాలగోని నిరంజన్, సుగూరి రవి, సుగూరి వెంకటయ్య,బోయపల్లి వెంకటయ్య, నగేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో రాష్ట్ర మత్సకారుల సదస్సు

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 25 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** కబ్జాల నుండి చెరువులను,కుంటలను కాపాడి భవిష్యత్ తరాలకు, మత్సకారుల కుటుంబాలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రభుత్వం నుండి మత్సకారులకు అందవలసిన అన్ని సంక్షేమ పథకాలను వర్తింప చేస్తామని అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి మీ సమస్యలు తెలియజేస్తానని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలియజేశారు. మత్స్యకారుల అభివృద్దే ద్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బర్ల మంగా జగదీశ్వర్ యాదవ్, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోరింకల నరసింహ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లల్లెల బాలకృష్ణ, జిల్లా అధ్యక్షుడు చెనమోని శంకర్,మత్సకారుల సోదరులు,కుటుంబాలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మూసి ప్రక్షాళన, మూసి పరివాహక ప్రాంత అభివృద్ధిపై సమీక్ష సమావేశం



**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సెప్టెంబర్ 25 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** మూసి ప్రక్షాళనకు ప్రభుత్వం చర్యలు చేపట్టినందున మూసీ పరివాహక ప్రాంతంలోని అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు కేటాయించేందుకు వివరాలు సేకరించాలని మూసీ పరివాహక ప్రాంతంలో నివసించే వారికి భరోసా కల్పించేందుకు అధికారులు వారికి నచ్చచెప్పాలని కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం రాజేంద్రనగర్ మండల రెవెన్యూ కార్యాలయంలో మూసీ ప్రక్షాళన, మూసీ పరివాహక ప్రాంత అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని గండిపేట్, రాజేందర్ నగర్ మండలాల్లోని మూసీ పరివాహక ప్రాంతాలలో 332 నిర్మాణాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. గండిపేట్ మండలంలో 32 నిర్మాణాలు రాజేంద్రనగర్ మండలంలో 300 మూసీ నది పరివాహక ప్రాంతంలో నిర్మాణాలు గుర్తించామని మొత్తం 332 నిర్మాణాలను తొలగించవలసి ఉన్నాయని, వారికి మరొక చోట డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. మొదటగా నాలుగు బృందాలను ఏర్పాటు చేసి, మూసీ పరివాహక ప్రాంతం లో ఉంటున్న వారికి శాశ్వత నిర్మాణాలు గల ఇళ్ళు డబ్బులు బెడ్ రూమ్ ఇళ్ళు ఇవ్వనున్నట్లు అధికారులు నచ్చేజెప్పాలని సూచించారు. ఈ టీములలో పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, సర్వే డిపార్ట్మెంట్ ఇతర సిబ్బంది 8 నుండి 10 మంది సభ్యులు టీములుగా వెళ్లి ఇంటి యజమానికి సంబంధించిన ఆధార్ కార్డు, ఇంటికి సంబంధించి పేపర్లు, కరెంట్ బిల్స్, అనుమతులు తదితర డాటాను సేకరించాలని సూచించారు. ఇప్పుడు ఉంటున్న ఇళ్ళకు వరద ముప్పు ఉంటుందని, ఎప్పటికైనా నివాసాలకు అనువుగా ఉండదని వారికి తెలియజేయాలని తెలిపారు. వీరికి ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ వారితోనే తీయించడం జరుగుతుందని, ఖాళీ చేయించు సమయంలో రవాణా ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుందనే విషయం వారికి తెలియ జేయాలని కలెక్టర్ వివరించారు. బృందాలు తమకు కేటాయించిన ప్రాంతంలోని ఉంటున్న వారిని పిలిచి వారికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని నచ్చజెప్పాలని అన్నారు. మూసి పరివాహక ప్రాంతాల్లో నివాసాలు ఏ మేరకు ఉన్నాయో వివరాలు సేకరించాలని అన్నారు. పోలీస్ శాఖ నుండి సరైన సహకారం కల్పించాలని పోలీస్ వారికి కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, మూసీ రివర్ డెవలప్మెంట్ అథారిటీ జాయింట్ ఎండి గౌతమి, రాజేంద్రనగర్ ఆర్డిఓ, డిసిపి శ్రీనివాస్, రాజేంద్రనగర్ ఎసిపి శ్రీనివాస్, మూసీ రివర్ డెవలపర్ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, రాజేంద్రనగర్ మున్సిపల్ కమిషనర్ రవికుమార్, నార్సింగ్ మున్సిపల్ అధికారులు, రాజేంద్రనగర్ ఎమ్మార్వో రాములు, నాలుగు బృందాల డిప్యూటీ తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి, నాగర్ కర్నూల్ జిల్లా
# సగర సంఘం ఎన్నికల సమాయత్త సమావేశం



**కల్వకుర్తి, సెప్టెంబర్ 25 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని కుప్పగండ్ల, వెల్దండ, తాండ్ర, కొండారెడ్డిపల్లి, మాదారం, ఊరుకొండ, ఎంగంపల్లి, రఘుపతిపేట, వేపూర్, థర్నికల్ గ్రామాల సగర బంధువులతో బుధవారం నాగర్ కర్నూల్ పట్టణంలో సమాయత్త సమావేశం జరిగింది. జిల్లా ఎన్నికల గురించి అన్ని గ్రామాలకు మండలలకు సమాచారం అందించాలని జిల్లా ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ మోడల ఆంజనేయులు సగర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సమయుక్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన సగరులు బి సి డి నుండి బి సి ఎ లోకి తెచ్చేవరకు మనము ఈ ప్రభుత్వం పై వత్తిడి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మొల్ల బాబు సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పడకంటి వివేకానంద సగర, ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ మోడల ఆంజనేయులు సగర, కో కన్వీనర్ పడకంటి రాజు సగర, రాజశేఖర్ సగర, సుధాకర్ సగర, జిల్లా గౌరవ అధ్యక్షులు వావిలాల భీమయ్య సగర, దుర్గయ్య సగర గ్రామ, మండల సగర బంధువులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ మేట్లతో కూలీలు, రైతులతో శిక్షణా కార్యక్రమం



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 25 శాసనసభ న్యూస్ :** కొండ మల్లేపల్లి మండలం కొల్ ముంతల్ పహాడ్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలు, మేట్లతో, రైతులతో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం లో కూలీలకు 300 రూపాయల కూలీ పడాలంటే ఎంతపని చేయాలని, ఏపనులు చేయాలనే విషయాల మీద వివరించారు. అందుకోసం ప్రతి చిన్న, సన్నకారు రైతు నీటి నిల్వ పనులు చేయాలని, అందులో ప్రధానంగా ఫాం పాండ్ పనులూ ఎక్కువ మొత్తంలో చేయాలని తెలిపారు. మహిళా శక్తి లోభాగంగా (సంఘ బంధం) ద్వారా ఇచ్చిన పశువులకు, కోళ్లకు,పశువుల షెడ్ల నిర్మాణాలు, ఏకవార్షిక ,బహువార్షిక గడ్డి పెంపకాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేందర్ ,ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ ,మేట్లు ,ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

# గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుకు కు శుభాకాంక్షలు...



**తూర్కయంజాల్,సెప్టెంబర్ 25: (శాసనసభ) :** గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డిని బుధవారం ఆయన నివాసంలో టీయూఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యమకారులు బోసుపల్లి విరేష్ కుమార్,బాబు లాల్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రీయ పోషన్ మాసంలో భాగంగా విద్యార్థులకు హిమోగ్లోబిన్ టెస్టులు

## - ఐసిడిస్, హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పరీక్షలు





**చింతపల్లి, సెప్టెంబర్ 25 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చింతపల్లి మండలంలో రాష్ట్రీయ పోషణ్ మాసం కార్యక్రమంలో భాగంగా జిల్లా మండల కేంద్రంలోని పరిషత్ ఉన్నత పాఠశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నటువంటి 9, 10, ఇంటర్మీడియట్ లోని కిశోర బాలికలకు మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ చింతపల్లి (ఐసిడిఎస్) తరపున, హెల్త్ డిపార్ట్మెంట్ బుధవారం విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. మొత్తం 177 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా వారిలో నార్మల్ 42 మంది, మోడరేట్ 62 , మైల్డ్ 43 మెంబర్స్, సీవియర్ 30 ఉన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఇక్బాల్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి , జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెడ్మాస్టర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, పాఠశాల ఉపాధ్యాయులు , ఎంఎల్ హెచ్ పి శిరీష, శుభశ్రీ, అంగన్వాడి టీచర్లు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి







**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 25 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో బుధవారం నాడు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి . ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో ఉద్యాన వన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మెగాఆయిల్ ఫామ్ ప్లానిటేషన్ కార్యక్రమం లో పాల్గొని చెట్లు నాటారు. అదేవిధంగా ఇబ్రహీంపట్నం టౌన్ లోని ఎన్ ఆర్ గార్డెన్స్ లో మత్సకారుల రాష్ట్ర సదస్సు లో పాల్గొని మత్స్యకార సోదరుల అభివృద్ధిపై ప్రసంగించారు. అనంతరం మంచాల మండలం లో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం లోని రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, మున్సిపల్ నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 30న జరిగే చలో లేబర్ కమిషనరేట్ ను జయప్రదం చేయండి:

# సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్



**తుర్కయంజాల్ ,సెప్టెంబర్25: (శాసనసభ) :** కాంట్రాక్ట్ వర్కర్స్, ఔట్ సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులు, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు పెంచాలని కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 30న నిర్వహించ తలపెట్టిన చలో లేబర్ కమిషనరేట్ ను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడలో సిఐటియు కార్యాలయంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల ముఖ్య నాయకులతో సమావేశం చేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ లు పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈ సెప్టెంబర్ నెలలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ నాన్ పర్మినెంట్ ఉద్యోగ కార్మికుల సమస్యలపై క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తూ కనీస వేతనాలు ఇవ్వకుండా కార్మిక చట్టాలు అమలు చేయకుండా పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు కూడా తీవ్రమైన శ్రమదోపిడికి గురి అవుతున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచకుండా కార్మిక చట్టాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. రాష్ట్రంలోని 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ లో కనీస వేతనాలు సవరించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26,000 నిర్ణయించాలని, కాంట్రాక్ట్ వర్కర్స్ నాన్ పర్మినెంట్ ఎంప్లాయిస్ అందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కార్డులను ఉపసంహరించుకోవాలని 8 గంటల పని దినం అమలు చేసి అదనపు పనికి అదనపు వేతనం చట్టప్రకారం రెండింతలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 30న హైదరాబాదులోని లేబర్ కమిషనరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి కార్మిక వర్గం పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్,డి జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శి వై స్వప్న,జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ బుగ్గరాములు సీహెచ్ ఎల్లేష్,చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# బీబీనగర్ ఎమ్స్ లో ఎం బి బి ఎస్ సీటు సాధించిన నేనావత్ రాహుల్

## - అభినందించిన రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్



**దేవరకొండ, సెప్టెంబర్ 25 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** దేవరకొండ మండలం గన్యా నాయక్ తండా గ్రామ పరిధిలోని సీతారాం తండాకు చెందిన నేనావత్ రాజు కుమారుడు నేనావత్ రాహుల్ బీబీనగర్ ఎమ్స్ లో ఎంబిబిఎస్ సిటు సాధించిన రాహుల్ ను శాలువాతో సత్కరించి అభినందించిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్.రాహుల్ కు 50,000 వేల రూపాయలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేనావత్ రాహుల్ కు ఎంబీబీఎస్ కొనసాగించడానికి అయ్యే పూర్తీ ఖర్చును చెల్లిస్తానని ఆయన చెప్పారు. అదే విదంగా కష్టపడి చదివి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ప్రతి నిరుపేద విద్యార్థులకు నావంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మునందర్ రెడ్డి,తిరుపతి రెడ్డి, నేనావత్ రవి, నేనావత్ గణేష్ ,లాలూ నాయక్,జగన్,నేనావత్ సాగర్, ఆంగోతు సంతోష్,రమేష్, యాదయ్య , సైదులు ,మహేష్ , తదితరులు ఉన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

## - 68వ దేవరకొండ డివిజన్ స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా ఉత్సవాలు.





**చింతపల్లి, సెప్టెంబర్ 25 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చింతపల్లి మండలం కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 68 వ దేవరకొండ డివిజన్ స్థాయి ఎస్ జి ఎఫ్ ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చింతపల్లి మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్,మాజీ జెడ్పిటిసి హరినాయక్, మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్,మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, సింగల్ విండో డైరెక్టర్ అండేకర్ అశోక్,మాజీ సర్పంచ్ కురుమేటి బజార్,గౌని జంగయ్య,నాదరి రమేష్, గ్రామ పెద్దలు నాదిరి మల్లేష్,కురుమేటి రామకృష్ణ, వివిధ పాఠశాల పిఈటిలు, ప్రధాన ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజల అందరికీ అందుబాటులో ఉంటా

## - కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 25 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మంకాల శేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులు తీసుకోవడం ముఖ్యంకాదని, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శేఖర్ రెడ్డి అన్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ పై ఈ కేవైసీ నమోదు కేంద్రం ప్రారంభం

**చింతపల్లి, సెప్టెంబర్ 25 శాసనసభ న్యూస్ ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా ఆరు గ్యారెంటీలను ప్రకటించింది. అందులో ఒకటి 'చేయూత'. దీంట్లో ప్రధానంగా రెండు అంశాలు ఉన్నాయి. పింఛనుదారులకు నెలకు రూ.4,000 పింఛను ఇవ్వటం ఒకటి అయితే. ఆరోగ్య శ్రీ కింద రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం కలిపించటం మరో అంశం. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంతో చేయూత కింద ప్రకటించిన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని డిసెంబర్ 9వ తేదీ నుంచి అమల్లోకి తీసుకురాబోతుంది.

ఆరోగ్య శ్రీ పథకం పరిమితి పెంపు - వివరాలు

కాంగ్రెస్ ప్రకటించిన ఆరోగ్యశ్రీ బీమా క్రింద వైద్యానికి రూ.10 లక్షల సాయం అందిస్తుంది. గతంలో ఇది ఐదు లక్షల వరకే పరిమితి ఉండగా. ప్రస్తుతం ఇది 10 లక్షల వరకు పెరుగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా నెట్‌వర్క్ ఉన్న అన్ని ఆసుపత్రుల్లో ఇది అమలవుతుంది. ఈ పథకం కింద ఉన్న వారు. పది లక్షల వరకు ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం తెలంగాణలో 77 లక్షల 19 వేల మందికి ఆరోగ్యశ్రీ కార్డులు ఉన్నాయి. 1,310 ఆసుపత్రిల్లో ఈ సేవలు అందుతున్నాయి. వీటిల్లో 293 ప్రైవేట్ ఆస్పత్రులు, 198 ప్రభుత్వ ఆసుపత్రులు, 809 పీహెచ్‌సీల ఉన్నాయి. ఇందులో దాదాపు అన్ని రోగాలకు సేవలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో చింతపల్లి మండల




కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఈ కేవైసీ నమోదు కేంద్రాన్ని ప్రారంభించి, ప్రజల ద్వారా ఆధార్ కార్డు, ఫోటోలను సేకరించి అనుసంధానం చేస్తూ ఈ కేవైసీ నమోదు చేయడం జరుగుతోంది. ఈ నమోదు కేంద్రం ఇంకా మూడు రోజులు పనిచేస్తుందని చింతపల్లి గ్రామ ప్రజలు తప్పనిసరిగా రాజీవ్ ఆరోగ్య శ్రీ కోసం తమ ఆధార్ కార్డు ద్వారా నమోదు చేసుకోవాలని గ్రామపంచాయతీ సెక్రెటరీ ప్రదీప్ తెలిపారు.

